


## ఏఐటియూసి నిర్మల్ జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 9: నిర్మల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో యస్. యన్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజ 9.2.2024 న జరిగింది. కామ్రేడ్ యస్ విలాస్ ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరైనారు. కామ్రేడ్ యస్ విలాస్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా లో రోజు రోజుకు పుంజుకుంటుందని అన్నారు. అన్ని మండలాలు, రంగాలలో బలోపేతాని పని విభజన గురించి చర్చించడం జరిగింది అని అన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు మార్చి 20,21 న భైంసా పట్టణము లో జరపాలని తీర్మానించింది జరిగిందని అన్నారు.

ఫిబ్రవరి 14 న మేటర్ సైకిల్ ర్యాలి లు నిర్వహించాలని. పిబ్రవరి 16 న జాతీయ కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కామ్రేడ్. శ్రీనివాసాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఏఐటియూసి కార్యక్రమాలు జిల్లా వాయప్తంగ జరుగు చున్నావని కొత్త యూనియన్ లు ఏఐటియూసి లో చేయుచున్నావని అన్నారు. కార్యకర్తలు ఏఐటియూసి బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి 16నదేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. అలాగే ఫిబ్రవరి 14 న మేటర్ సైకిల్ ర్యాలి ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కే. రవి,ఖానాపూర్, జిల్లా కార్యదర్శి,. భూక్య రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు,కామ్రేడ్.కోండిబా, ముధోల్, కామ్రేడ్. గంగాధర్, నిర్మల్,జాదవ్ రమేష్, కామ్రేడ్. సోమేష్ భైంసా లో పాల్గొన్నారు.



## పీర్జాదిగూడ మున్సిపాల్ కార్పోరేషన్ గేటుకు తాళం వేసి నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

### కుక్కలు,దోమలతో ప్రజలు సతమతమవుతున్న పట్టించుకోని అధికారులు

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 09 మేడిపల్లి : పిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల రోజుకోక ఘటన వివిధ పత్రిక మాధ్యమాల్లో వెలువడుతుంది. గత 15 రోజుల ముందు కమీషనర్ కు చేసిన పిర్యాదులపై కమీషనర్ స్పందించడంలేదని మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపాల్ కార్యాలయ గేటు కు తాళం వేసి గేటు ముందు కాంగ్రెస్ నాయకులు నిరసణ వ్యక్తం చేసారు. ఈ ఘటన శు క్రవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ పీర్జాదిగూడలో అధికారులు నాయకుల చెప్పుచేతల్లో నడుస్తున్నారని, ఓ పక్క చిన్నారులపై కుక్కలు దాడులు చేస్తు గాయపరుస్తున్న వాటిని నివారించడానికి ఎవిదమైన చర్యలు తీసికోలేదని, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కార్పోరేటర్లు స్వంత లాభం కోసం విహరయాత్రలో విహారిస్తున్నారని ,కార్పోరేషన్ లలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా సాగుతున్నా అదికారులు నాయకుల అండతో చర్యలకు వెనకాడుతున్నారని, కాని ప్రభుత్వ డబ్బుతో నిర్మాణం అయిన స్ట్రీట్ వెండర్స్ మాత్రం ఆఘమేగాలపై వచ్చి కూల్చి వేస్తారని విమర్శిచారు. గత ప్రభుత్వం లా కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని అదికారులు ప్రజలకు పనులు చెసెలా తమ వంతు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.ద

## కిడ్నాప్ వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు

**దిసోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు ...**

**దిప్రజల్లో ఆందోళన కల్గిస్తున్నారు...**

**దిజనాలను భయబ్రాంతులకు గురిచేస్తే ఉపేక్షించం...**

**దితప్పుడు ప్రచారం చేసిన ,పోస్టులు పెట్టిన వారిపై చట్టప్రకారం చర్యలు...**

**దిహుస్నాబాద్‌లో ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నం జరగలేదు ...ప్రజలు పుకార్లు నమ్మొద్దు ...**

**అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి ...తక్షణం స్పందిస్తాం ...**

**దిప్రజల భద్రతతే ధ్యేయంగా పనిచేస్తాం ...**

**హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్,ఎస్సై మహేష్ ...**



హుస్నాబాద్‌లోని మార్కెట్ గల్లీకి చెందిన మేకల శృతి తన ఇద్దరు చిన్న పిల్లలతో మార్కెట్ కి వచ్చి కూరగాయలు కొని ,అవి బరువుగా ఉండడంతో అక్కడే ఉన్న సుందరగిరి గ్రామానికి చెందిన 60-65 సంవత్సరాలు గల కొద్దిగా తెలిసిన వ్యక్తికి తన పెద్దపాప (4 సం)ను మరియు తను కొన్న కూరగాయల బ్యాగ్ ను అతని బండిపై పెట్టి ,అక్కడికి దాదాపు 120మీ ల దూరంలో గల వాళ్ళ ఇంటివద్ద దింపమని చెప్పడం జరిగింది ...అట్టి వ్యక్తి వాళ్ళ ఇంటి పక్కన గల మరో ఇంటివద్ద దించి వెళ్లగా ,ఆ పాపా యొక్క తల్లి ఆందోళన చెందడం జరిగింది ...ఆ సమయంలో అక్కడ ఉన్న కొంతమంది కిడ్నాప్ అయిందని వదంతులు సృష్టించగా ,వాటిని కొంత మంది వీడియోస్ ,ఫొటోస్ తీసి సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేయడం జరిగింది ... కాసేపటికి ఆ పాపా వాళ్ళ ఇంటి దగ్గరే ఉందని తెలుసుకోవడం జరిగింది ....

కావున ప్రజలు నిజానిజాలు తెలియకుండా తొందరపడి అసత్య ప్రచారాలు ,పుకార్లు ,వదంతులు నమ్మొద్దని తెలియజేస్తున్నాము. అలాగే వదంతులు ,పుకార్లు సృష్టించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ...ముఖ్యంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,తెలియనివారికి పిల్లలను అప్పగించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.

# సింధూర వైన్స్ నిర్మాణ పనులను నిలిపివేయాలి

### నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రూ.10.0 కోట్ల విలువైన మసీదు భూమిని లాక్కునే ప్రయత్నం..



వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 09 మేడిపల్లి : బోడుప్పల్ లో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రూ.10.0 కోట్ల విలువైన మసీదు భూమిని లాక్కోవడానికి ప్రయత్నించిన సర్వే నెం: 150 కింద ఓపెన్ ల్యాండ్లో జరుగుతున్న సింధూర వైన్స్ నిర్మాణ పనులను నిలిపివేయాలని మిస్టర్ ఖాన్ మరియు కమిటీ సభ్యులు సురేష్ కుమార్ మరియు ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మస్జిద్ కుతుబ్ షాహీ ఆలంగీర్ బోడుప్పల్లో కమిటీ సభ్యులతో కలిసి అమ్జెద్ ఉల్లా ఖాన్ (ప్రతినిధి) డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన విలేకరుల సమావాశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మసీదు భూమి సర్వే నెం: 150లో 18 ఎకరాల 32 గుంటలు ఆక్రమణకు గురైందని, ప్రస్తుతం ఉన్న మసీదు 2700 చదరపు గజాలలో ఉందని, దాదాపు 2.0 ఎకరాలు ఓపెన్ ల్యాండ్గా ఉందని ఖాన్ చెప్పారు. నంద్ లాల్ కుమారుడు , సురేష్ కుమార్ నకిలీ పత్రాలను సృష్టించి, బహిరంగ భూమిని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని మరియు మసీదు నిర్మాణాన్ని అడ్డుకోవడం ద్వారా వివిధ అధికారులు మరియు య న్యాయస్థానాలను ఆశ్రయించారని, ఇందులో మస్జిద్ కమిటీ & తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు.1) OS నంబర్: 778 ఆఫ్ 2016 (వక్ఫ్ ట్రిబ్యునల్) తేదీ: 1 ఫిబ్రవరి 2018 , 2) CRP నం: 829/2018 తేదీ: 27 జనవరి 2024 విజయం సాధించాయన్నారు.

మొదట సురేష్ కుమార్ సర్వే నెం: 152లో ఉన్న భూమిని క్లెయిమ్ చేసాడు, అయితే మసీదు కమిటీ ఆ భూమి సర్వే నెం: 150లో ఉందని తెలంగాణ వర్ఫ్ బోర్డు, రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు సర్వే %ం% ల్యాండ్ సెటిల్మెంట్, తెలంగాణ ప్రభుత్వంతో సంయుక్త సర్వేలో నిర్ధారించగా, సర్వే నెం: 152తో పోరాడిన కేసు ఓడిపోయిన తర్వాత మళ్లీ దాన్ని సర్వే నెం:150గా పేర్కొంటూ కోర్టును ఆశ్రయించి మసీదు నిర్మాణాన్ని ఆపేయడంతో పాటు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసుల సాయంతో మసీదు కమిటీ సభ్యులు మరియు ఇమామ్ మహమ్మద్ షఫీక్ ఆలం పై అనేక కేసులు పెట్టించారని, జువ్వాడి వివేక్రావు నుంచి లీజు అగ్రిమెంట్ పేరుతో జాగిల్లపురం భరత్కు లీజుకు తీసుకున్న అతను ఇప్పుడు తెరవెనుక ఉండి వైన్ షాప్ %ం% బార్ ఏర్పాటు కోసం తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ను ఆశ్రయించి తెలంగాణ హైకోర్టు ఆదేశాల ముసుగులో 2023 లోని డబ్ల్యూపీ నెం: 35205లో సర్వే నెం: 150లోని అన్ని నిర్మాణ కార్యకలాపాలను నిలిపివేయాలని కోరుతూ మేడ్పల్లి పోలీసులు మసీదు లోపల జరుగుతున్న పనులను నిలిపివేశారు. సర్వే నెం: 150లో భాగంగా సింధూర బార్ %ం% వైన్ షాపు నిర్మాణం కొనసాగుతోంది, పోలీసు శాఖ మరియు తెలంగాణ వక్ఫ్ బోర్డు యొక్క ప్రామాణికతను ప్రశ్నిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రూ.10.0 కోట్ల విలువైన మసీదు భూమిని లాక్కోవడానికి ప్రయత్నించినందుకు, సర్వే నెం: 150 కింద ఓపెన్ ల్యాండ్లో జరుగుతున్న సింధూర వైన్స్ నిర్మాణ పనులను నిలిపివేయాలని మిస్టర్ ఖాన్ మరియు కమిటీ సభ్యులు సురేష్ కుమార్ మరియు ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సురేశ్కుమార్పై చర్యలు తీసుకోవాలని, సింధూర వైన్స్ నిర్మాణాన్ని వెంటనే ఆపకుంటే ఆందోళనకు దిగుతామని ఖాన్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ తాజుద్దీన్ - ప్రెసిడెంట్, మసీదు కమిటీ , మహబూబ్ అలీ (అడ్వకెట్) (జనరల్ సెక్రటరీ మస్జిద్ కమిటీ ), మహ్మద్ అబ్దుల్ అలీమ్,ఖాదర్,అహ్మద్,అబ్బాస్,గులాం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చాక టీజీ సిరీస్ అమలు: పొన్నం



హైదరాబాద్, ఫిబ్రవరి 9 : కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాతే రాష్ట్రంలో టీజీ సిరీస్ అమలవుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఆయన శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో టీఎస్ సిరీస్ స్థానంలో టీజీ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ... ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాల్సి ఉందన్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన నాటి నుంచి వాహనాలకు టీఎస్ సిరీస్ బదులుగా టీజీ ఉంటుందని చెప్పారు. కాగా ఆర్టీసీ ఆదాయం పెంపునకు కార్గో సర్వీసును విస్తరించనున్నట్లు చెప్పారు. తెలంగాణలో కనీసం 20 శాతం కార్గో సేవలను ఆర్టీసీ ద్వారా అందించాలని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతిపై ఎంపీ బండి సంజయ్ స్పందించాలని మంత్రి డిమాండ్ చేశారు. దీనిపై ప్రస్తుతం విజిలెన్స్ అధికారులు దృష్టి పెట్టినట్లు చెప్పారు.

**గంగుల అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సిందే**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తనను కలువాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని పొన్నం చెప్పారు. గతంలో తనను ఆయన తుక్కు అని విమర్శించారని, అప్పుడే మూడేళ్ల తర్వాత తన అపాయింట్‌మెంట్ కోరే పరిస్థితి వస్తుందని తాను చెప్పానని గుర్తుచేశారు. తాను అన్నట్టుగానే.. ఇప్పుడు అపాయింట్‌మెంట్ తీసుకొని తనను కలవాలని సూచించారు.

## ఉద్యమకారులను గౌరవించింది మేమే: పల్లా

హైదరాబాద్, ఫిబ్రవరి 9 : తెలంగాణ తల్లి విగ్రహాన్ని అనేక మంది శిల్పులు ఉద్యమ సమయంలో తయారు చేశారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి చెప్పారు. కాంగ్రెస్ వాళ్లు జయజయహే తెలంగాణ అనడం సంతోషంగా ఉందని, ఉద్యమకారులను బీఆర్ఎస్ గౌరవించిందని పేర్కొన్నారు. ఈ మేరకు అసెంబ్లీ సీఎం ప్రసంగం అనంతరం పల్లా మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో గోరెటి వెంకన్నను ఎమ్మెల్సీ చేశామని, కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ పేర్లను వర్సిటీలకు పెట్టామని, అనేకమంది ఉద్యమనాయకులు, సిద్ధాంత కర్తలను గౌరవించుకున్నామని తెలిపారు. కానీ, సీఎం రేవంత్ తెలంగాణ ఉద్యమసమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ధర్నాలో ఉన్నారని తెలిపారు. గద్దర్ ఉద్యమ చద్దరు ముసుగు కప్పుకుని తప్పుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. జయజయహే గీతాన్ని ప్రజల్లోకి తీసుకొచ్చింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు.

## ఉచిత బస్సుకు అనుకూలమా? వ్యతిరేకమా?

**మహిళలు సంతోషపడుతుంటే ఓర్వలేకపోతున్నారు..**

**ఆటోవాలాలను అడ్డుపెట్టుకొని పుల్లలు పెట్టే ప్రయత్నం**

**రెచ్చగొట్టి ఆందోళనలు చేయిస్తున్నారు**

**బీఆర్ఎసపై మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ఫైర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 9 : మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కారణంగా ఆటో డ్రైవ ర్లు రోడ్డున పడ్డారంటూ బీఆర్ఎస్ నిరసన, మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటే ప్రతిపక్షం ఓర్వలేకపోతోందన్న అధికార కాంగ్రెస్ విమర్శలతో శుక్రవారం శాసనసభలో వాడీ వేడి చర్చ జరిగింది. ఆటోడ్రైవర్లకు సంఘీభావంగా ఆటోల్లో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ సభ్యులు.. మహాలక్ష్మి పథకం అమలుతో ఉపాధి కోల్పోయి 21 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని తెలిపారు. అయితే మహాలక్ష్మి పథకం అమలుకు బీఆర్ఎస్ అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పాలని మంత్రులు నిలదీశారు. పదేళ్లపాటు ఆర్టీసీ ఆస్తులను ధ్వంసం చేశారని, ఆడవాళ్లు ఆర్టీసీ బస్సుల్లో వస్తుంటే తట్టుకోలేకపోతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఆటోవాలాలను అడ్డం పెట్టుకొని మహాలక్ష్మి పథకానికి పుల్లలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. ?"ధనిక రైతులకు లక్షలాది రూపాయల రైతుబంధు ఇస్తుంటే.. పేద వర్గాలకు ఎందుకివ్వడం లేదంటూ మేమెప్పుడైనా మీ ఇళ్లముందు పేదలతో ధర్నాలు చేయించామా?" అని సీతక్క నిలదీశారు. మహాలక్ష్మి పథకం కారణంగా నెలకు రూ.ఐదారు వేల దాకా చార్జీలు మిగులుతున్నాయని మహిళలు సంతోషపడటాన్ని చూసి తట్టుకోలేకే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు.

# దయనీయస్థితిలో "పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాల".. కనీస వసతులు లేక "విద్యార్థుల" అవస్థలు

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 9 మేడిపల్లి : కెసిఆర్ పాలనలో ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్వీర్యం మయ్యిందని, కేజీ టు పేజీ ఉచిత ప్రభుత్వ నిర్బంధ విద్య అందిస్తామని గద్దెనెక్కిన కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న దాఖలాలు లేవని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్లో గల "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉందని అన్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు శు క్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతులు విద్యార్థుల సంఖ్య తదితర అంశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ అభివృద్ధిలో పీర్జాదిగూడ కార్పొరేషన్ నెంబర్ వన్ అనే డబ్బా కొట్టుకుంటున్నా పాలకవర్గం ఒక్కసారి కళ్ళు తెరిచి కనీస సౌకర్యాలు లేని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులు నిత్యం పడుతున్న అవస్థలను చూడాలని, సుమారు 900 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో సరైన బోధన సిబ్బంది లేరని,స్వచ్ఛమైన మంచినీటి సరఫరా,లేదని కనీసం ఆయాలు, ఇతర సిబ్బంది



లేకపోవడంతో అపరిశుభ్రమైన, అసౌకర్యమైన బాత్రూంలు, మురుగు కాలువలుగా మారిన తాగునీరు నల్లాలు దర్శనమిస్తున్నాయని, ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో విద్యార్థులు నాణ్యమైన విద్యను ఎలా చదువుతారని తుంగతుర్తి రవి కార్పొరేషన్ పాలకులను ప్రశ్నించాడు. పాఠశాల సెలవు దినాలలో అనేక సాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరించారని, తక్షణమే పాఠశాల ఆవరణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తుంగతుర్తి రవి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,మోహన్, వంగూరి పరమేష్,సుదర్శన్ రెడ్డి,జలగం శరత్ గౌడ్, ఎన్ ఎన్ కె దుర్గ,అంజమ్మ,పరమేష్,కపిల్ తదితరులు పాల్గొన్నారు.